ప్రజాశక్తి
బుధవారం 17 జనవరి 2024 5
శ్రీ సత్యసాయి

శ్రీ సత్యసాయి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్‌ను అనంతపురంలో గృహ నిర్బంధం చేసిన పోలీసులు

రైతులకు న్యాయం చేయమంటే అరెస్టులా..?

సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో నాసిన్, బెల్ కంపెనీల ఏర్పాటుతో భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయమని అడిగేందుకు వెళ్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నాయకులను అరెస్టులు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యని సిపిఎం శ్రీ సత్యసాయి జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ తెలిపారు. గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామం వద్ద నాసిన్ భవనాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి కలిసేందుకు సిపిఎం నాయకులు వెళ్లకుండా సోమవారం రాత్రి నుంచే ఎక్కడికక్కడ అరెస్టులు జరిగాయి. గోరంట్ల, సోమందేపల్లి, మడకశిర, చిలమత్తూరు తదితర ప్రాంతాల్లో సిపిఎం, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు. ఇంతియాజ్‌తో పాటు జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దన్న, ఉపాధ్యక్షులు గంగాధర్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, ఉపాధ్యక్షులు కొండ వెంకటేష్, తదితరులను అరెస్టు చేసి జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లకు తరలించారు. ప్రధాని పర్యటన ముగిసేంత వరకు వారిని స్టేషన్లలో ఉంచుకుని అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని నాసిన్ అకాడమీకి 503 ఎకరాలు, బెల్ సంస్థకు 600 ఎకరాల భూమిని ప్రభుత్వం రైతులు నుంచి బలవంతంగా తీసుకుందన్నారు. గోరంట్ల, సోమందేపల్లి, మండలాలకు చెందిన దాదాపు 200 కుటుంబాలు భూములు కోల్పోయి జీవనాధారం కోల్పోయారని చెప్పారు. వీరికి సరైన పరిహారం ఇప్పటి వరకు అందలేదన్నారు. భూములు కోల్పోయిన వారిలో పేద దళితులే అధికంగా ఉన్నారన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు పట్టా, డిసి అనే వ్యత్యాసం చూడకుండా సమాన పరిహారం ఇవ్వాలనే జీవో ఉందన్నారు. దీనికి విరుద్ధంగా ప్రభుత్వం దళిత రైతులకు వివక్ష చూపి పరిహారంగా చాలా తక్కువగా ఇచ్చారన్నారు. దళిత రైతులకు రూ.2.45 లక్షలు ఇచ్చి, పెత్తందారులకు మాత్రం రూ.10 లక్షల పరిహారం ఇచ్చారన్నారు. ఒకే ప్రాంతంలోని భూములకు ఇలా వేర్వేరు విభాగాల మాదిర పరిహారం ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ విషయంలో బాధిత రైతులకు న్యాయం చేయాలని అనేకమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రాలు ఇచ్చామన్నారు. అయినా ఎవరూ స్పందించలేదన్నారు. భూములిచ్చిన రైతుల కుటుంబంలో ఒకరికి వారి విద్యార్హతను బట్టి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. నాసిన్ అధికారులు టెండర్ రూపంలో ఇతర రాష్ట్రం వారికి ఉద్యోగాలు ఇస్తున్నారే కానీ భూములిచ్చిన రైతులకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికలు సమీపిస్తుండడంతో వారి వ్యక్తిగత స్వలాభం కోసం కనీసం 50 శాతం కూడా పూర్తికాని నాసిన్ భవనాలను ప్రారంభించడం సిగ్గుచేటన్నారు. ఈ సమస్యలన్నింటినీ సిపిఎం, ప్రజాసంఘాల నేతలు ప్రశ్నిస్తారన్న కారణంతోనే ఎక్కడికక్కడ జిల్లాలో పోలీసుల చేత ముందస్తు అరెస్టులు చేయించారన్నారు. అరెస్టులతో పేదల గొంతునొక్కలేరని వారి పక్షాన సిపిఎం పోరాటం చేస్తూనే ఉంటుందని ఇంతియాజ్ తెలిపారు.

సమ్మె @ 36

కొనసాగుతున్న అంగన్‌వాడీల ఆందోళనలు

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. సంక్రాంతి పండుగను సైతం అంగన్‌వాడీలు పక్కన బెట్టి వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తున్నారు. మంగళవారం నాటికి సమ్మె 36వ రోజుకు చేరుకుంది. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో వివిధ రూపాల్లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరసనలు తెలుపుతున్నారు. మడకశిరలో పిఎం అనే అక్షరాలతో కూర్చొని నిరసన తెలిపారు. చిలమత్తూరులో రొట్టేలు కాల్చారు. బత్తలపల్లిలో 36 సంఖ్య ఆకారంలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమ ఆవేదనను అర్థం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మొండి వైఖరి వీడి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్మా పేరుతో బెదిరించాలని చూస్తే బెదిరేది లేదన్నారు.

వార్త 6లో

'నాసిన్' ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

విభజన హామీల్లో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు మంజూరు చేసిన 'నాసిన్' (నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్‌డైరెక్టు ట్యాక్స్ అండ్ నార్కోటిక్స్)ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం ప్రారంభించారు. 2015 ఏప్రిల్ నెలలో అప్పటి ఆర్థిక శాఖమంత్రి అరుణ్ జైట్లీ దీనికి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాజెక్టు పనులు నత్తనడకన నడుస్తూ ఇప్పటికీ పూర్తయ్యాయి. సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద 500 ఎకరాల్లో చేపట్టిన ఈ అకాడమీలో ఐఆర్ఎస్ మొదలుకుని ఇతర వాణిజ్య, వ్యాపార విభాగానికి చెందిన ఉద్యోగులకు శిక్షణని ఇస్తారు. ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి సంబంధించి ప్రధాని మంగళవారం నాడు విచ్చేశారు. ప్రత్యేక విమానంలో ఢిల్లీ నుంచి పుట్టపర్తికి చేరుకున్న మోడీ మొదట లేపాక్షిలోని వీరభద్ర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు చేయించి, శిల్ప కళావైభవాన్ని తిలకించారు. అనంతరం మధ్యాహ్నం పాలసముద్రం చేరుకుని నాసిన్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇన్‌డైరెక్టు ట్యాక్స్ అండ్ కస్టమ్స్ ఛైర్మన్ సంజయ్ కుమార్ అగర్వాల్, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని

నాసిన్‌లో శిక్షణ పొందినవారితో ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

◆ పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

◆ కట్టుదిట్టమైన భద్రత నడుమ సాగిన పర్యటన

◆ లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ప్రధాని

మోడీ మాట్లాడుతూ సత్యసాయిబాబా, స్వాతంత్ర్య సమరయోధులు కల్లూరు సుబ్బారావు వంటి మహనీయులు పట్టిన ప్రాంతానికి రావడం ఆనందంగా ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ క్యాంపస్‌లో శిక్షణ పొందిన వారిని కలిసినట్లు ఆయన తెలిపారు. వాణిజ్య, వ్యాపారాభివృద్ధిలో నాసిన్ కీలకంగా పనిచేయాలని సూచించారు. 2014 నుంచి ఇప్పటికి పన్నుల విధానంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని వివరించారు. అంతకు మునుపు పన్నుల విధానం చాలా సంక్లిష్టంగా ఉండేదన్నారు. జీఎస్టీని తీసుకొచ్చి మరింత సరళతరం, సులభతరం చేసామన్నారు. తద్వారా ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు. పెరిగిన ఆదాయాన్ని ప్రజల అభ్యున్నతికి ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా పేదరికం దేశంలో తగ్గుతోందన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటకొచ్చారన్నారు. ప్రభుత్వం చేస్తున్నదల్లా, పేదవారికి అవసరమైన సహకారం, తోడ్పాటు అన్నారు. అదే రకంగా అనర్హులను పది కోట్ల మందిని



ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

తొలగించినట్లు చెప్పారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా పాల్పడినా ఉపేక్షించడం లేదని చెప్పారు. సత్యసాయి జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతంలో నాసిన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి తెలిపారు.

కట్టుదిట్టమైన భద్రత

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సత్యసాయి జిల్లాకు వస్తున్న సందర్భంగా రెండు రోజులుగా జిల్లాలో పోలీసు భద్రత కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. పాలసముద్రం చుట్టుపక్కల మొత్తం పోలీసు పహారాను ఏర్పాటు చేశారు. ముందుగా అనుమతి ఉన్న వారిని మాత్రమే నాసిన్‌లోకి అనుమతించారు.

గుండుమల తిప్పేస్వామిని సన్మానిస్తున్న నాయకులు

మడకశిరను దత్తత తీసుకోవడంపై హర్షం

ప్రజాశక్తి - మడకశిర

మడకశిర నియోజకవర్గాన్ని శ్రీధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ దత్తత తీసుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ మేరకు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్మస్థల మంజునాథ స్వామి చిత్రపటానికి, శ్రీ క్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ ఛైర్మన్ వీరేంద్ర హెగ్డే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గుండుమల మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీని శ్రీక్షేత్ర ధర్మస్థల గ్రామీణాభివృద్ధి ట్రస్ట్ వారు అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, పట్టణ కన్వీనర్ మనోహర్, కల్లుమరి సర్పంచి గంగమ్మ నాగరాజు, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం : మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి సంస్థ దత్తత తీసుకునేందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు.

సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టు

చిలమత్తూరు: ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో చిలమత్తూరులో సిపిఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు లక్ష్మినారాయణ మాట్లాడుతూ నాసిన్‌కు భూములు కోల్పోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం అందించకుండానే ప్రారంభించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య వాదులను ముందస్తుగా అరెస్టు చేయడం తగదని అన్నారు.

మడకశిర : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గోరంట్ల పర్యటన నేపథ్యంలో పోలీసులు కెవిపిఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఇతర ప్రాంతాలకు తరలించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేషులు, సిఐటియు మండల కార్యదర్శి వెంకటేశులును మడకశిర స్టేషన్లో ఉంచారు. వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దన్న సిపిఎం రంగప్ప తదితరులను పెనుకొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. పాలసముద్రం సమీపంలో దాదాపు 460 మందికి నిరుపేదలకు ఇళ్ల పట్టాలకు పట్టాలు అందజేస్తే కొంతమంది నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమకు అనుకూలంగా వారిని ఎంపిక చేసి వారికి అందజేయడంపై కెవిపిఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా వారు ఆందోళన చేస్తారన్న కారణంతో ముందుస్తు అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులను నాయకులు ఖండించారు.

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎస్పీ

పుట్టపర్తి రూరల్: గోరంట్ల మండలం పాలసముద్రం వద్ద ఏర్పాటుచేసిన నాసన్ కంపెనీ ప్రారంభ సభకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి పుష్పగుచ్ఛాము అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కడప నుండి నేరుగా పాలసముద్రానికి హెలికాప్టర్లో చేరుకోగా అక్కడ ముఖ్యమంత్రిని ఎస్పీకలసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు విషయాలను ఎస్పీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.

ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్పీ

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

డ్యాన్స్ ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని పుట్టపర్తి లోని శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సోమ, మంగళవారాలు రెండు రోజులపాటు సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మదనపల్లి, కాళహస్తి నుంచి వచ్చిన కళాకారులు తమ నృత్యాలతో అలరించారు. భరతనాట్యం, సినీ గీతాల నృత్యాలు, మిమిక్రీ తదితర కార్యక్రమాలతో ప్రేక్షకులను రంజింప చేశారు. మంగళవారం జబర్దస్త్ సునామి సుధాకర్ బృందం చేసిన హాస్య సన్నివేశాలు అలరించాయి. స్థానిక బిల్డర్ కొండమరాజు అందించిన సహాయ సహకారములతో రెండు రోజులపాటు ఈ కార్యక్రమాలు జరిగాయి. ముగ్గుల పోటీలలో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు అందజేశారు. పట్టణ పెద్దల సహకారం తో కార్యక్రమాలు విజయవంతం చేశామని శిల్పారామం ఏవో రమేష్ రెడ్డి తెలిపారు.

స్పోర్ట్స్ మీట్ విద్యార్థులకు బహుమతులు

స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ కనపర్చిన సత్య సాయి క్యాంపస్ విద్యార్థులకు ట్రస్ట్ వర్గాలు బహుమతులు అందజేశారు. సోమవారం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సత్యసాయి మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ ట్రస్టు సభ్యులు బహుమతులు అందజేశారు. ఈనెల 11న సత్య సాయి స్టేడియంలో జరిగిన క్రీడా విన్యాసాలలో పుట్టపర్తి, అనంతపురం, ముద్దనహళ్లి, బృందావన్ క్యాంపస్‌ల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ క్రీడా అనుభవాలను పంచుకున్నారు. అనంతపురం, పుట్టపర్తి క్యాంపస్‌కు చెందిన లెక్చరర్లు ప్రసంగిస్తూ సత్యసాయిబాబా విద్యార్థులను తన ఆస్తిగా భావించారన్నారు. విద్యతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని బాబా చెప్పే వారన్నారు. ప్రతి ఏటా ఈ క్రీడా దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రత్నాకర్ తో పాటు సత్యసాయి యూనివర్సిటీ ఛాన్సలర్ చక్రవర్తి, వైస్ ఛాన్సలర్ రాఘవేంద్ర ప్రసాద్ మెమెంటోలను అందజేశారు.

టిడిపిలోకి చేరిన వారితో గుండుమల తిప్పేస్వామి, తదితరులు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - మడకశిర

నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుడిబండ మండలం కొంకల్లు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, మాజీ ఉప సర్పంచి నరసింహమూర్తి, కెంపన్న, హనుమంతరయప్ప, తిప్పేస్వామి, అరుణ్ కుమార్, లక్ష్మన్నతో పాటు 15 కుటుంబాలకు చెందిన సభ్యులు, మడకశిర మండలం హరేసముద్రం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు ఆనంద్, ఈరమలప్ప ఆధ్వర్యంలో 10 కుటుంబాల సభ్యులు, పట్టణానికి చెందిన ప్రసాద్, అతని అనుచరులు వైసిపికి రాజీనామా చేసి గుండుమల తిప్పేస్వామి సమక్షంలో టీడీపీ లోకి చేరినారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి పట్టణ కన్వీనర్ మనోహర్, నాయి బ్రాహ్మణ సాధికారిక కన్వీనర్ రామాంజనేయులు, కల్లుమరి సర్పంచి గంగమ్మ నాగరాజు, బెగార్లపల్లి రవికుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

18న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కదిరిటౌన్

టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి కంది కుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జయంతి పురస్కరించుకొని ఈ నెల 18న గురువారం కదిరి పట్టణంలోని ఆర్య వైశ్య వసతి సముదాయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు .ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ శీనా, నాయకులు ఎద్దుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆటో స్టాండ్ ప్రారంభం : పట్టణంలోని శివాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన ఆటోస్టాండ్‌ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం ప్రారంభించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

ప్రాణం ఉన్నంత వరకూ పార్టీ మారను : పల్లె

విలేకరులతో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

తన ప్రాణం ఉన్నంత వరకు టిడిపిని వీడేది లేదని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఇటీవల వైసిపి లోని కొందరు సోషల్ మీడియాలో తనను అభాసుపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. పాత ఫోటోలు పెట్టి తప్పుడు ప్రచారం చేస్తూ టిడిపి వర్గీయులను తప్పుదోవ పట్టించడానికి చూస్తున్నారన్నారు. అయినా నియోజకవర్గంలోని ప్రజలకు తాను ఎలాంటి వాడినో తెలుసన్నారు. తాను ముఖ్యమంత్రి జగన్ ను కలిశానని, పార్టీ మారుతున్నానని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తన ప్రాణం ఉన్నంతవరకు పార్టీ మారే ప్రసక్తే లేదన్నారు. తనపై బురద చల్లితే చూస్తూ ఊరుకోమని చట్టపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. తాను ఇంతటి వాడిని కావడానికి టిడిపినేనని, కన్నతల్లి లాంటి పార్టీని వీడే ప్రసక్తే లేదని అన్నారు. వైసీపీ వారి అసత్య ప్రసారాలను నమ్మవద్దని టిడిపి పార్టీ శ్రేణులను కోరారు. టికెట్ వచ్చేది తనకే నని గెలిచేది కూడా తానేనని ధీమా వ్యక్తం చేశారు.

గుంతలు పూడ్చండి : సిపిఎం

ముదిగుబ్బ : మండల కేంద్రంలోని కస్తూరిబాయి కాలనీ సమీపాన జాతీయ రహదారి పక్కన నిర్మించిన పెద్ద కాలువలు పక్కన ఏర్పడిన గుంతలను పూడ్చాలని సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో గడిచిన నిర్మించిన కాలువలకు ఇరువైపులా గుంతలకు మట్టి వేయడం మరిచారన్నారు. దీంతో కాలనీలోని గృహాల వద్దకు వెళ్లాలంటే కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రధానంగా వృద్ధులు, వికలాంగులు, చిన్నపిల్లలు నానా పాట్లు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువకు ఇరువైపులా మట్టి వేయించాలని సిపిఎం, సిఐటియు నాయకులు బండల వెంకటేశు తదితరులు అని కోరారు.

షర్మిల ఎంపికపై సంబరాలు

నల్లచెరువు : ఎపిసిసి అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలను ఎంపిక చేయడంపై స్థానిక కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ మండల కన్వీనర్ అంజినప్ప ఆధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No: 258/2022 in O.S. No:54/2012
Between:
1.ముక్తాపురం వెంకటమ్మ died by his L.Rs 2 to 5
2.ముక్తాపురం నరసింహారెడ్డి
3.ముక్తాపురం గంగిరెడ్డి
4.బి.రమణమ్మ W/o బి.క్రిష్ణారెడ్డి died by his L.Rs పిటిషనర్ నెం:6 మరియు రెస్పాండెంట్ నెం:2
5.వై.కళ్యాణి
6.బి.శ్రీనివాసుల రెడ్డి ...పిటీషనర్స్
And
1.లింగాల వెంకటరెడ్డి,
2.బి.మల్లికార్జున రెడ్డి S/o రమణమ్మ (4వ వాది), వయస్సు 26 సం॥లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం:2-35, వడ్డివారిపల్లి, H/o ముక్కండ్లవారికొత్తపల్లి, ఓబులదేవర చెరువు, మండలం, శ్రీ సత్యసాయి జిల్లా,
...రెస్పాండెంట్స్
2వ ప్రతివాదికి నోటీసు
పైన పేర్కొన్న పిటిషనర్స్ పై నెంబరు గల I.A. No: 258/2022 in O.S. No:54/2012 U/o 22 Rule 3 of CPC R/w 28 of CPC (to bring on the record of the petitioner no:6 and Respondent No:2 as Plaintiff no:6 and the Defendent no:2 bring Lrs of the 4th Plaintiff) ను పై వారి కోర్టులో దావా దాఖలు వేసి ఉన్నారు. దావాలో మీ హాజరు నిమిత్తం పై I.A. No: 258/2022 in O.S. No:54/2012 ని 09/02/2024వ తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున నీవు స్వతహాగా కానీ, నీ యొక్క న్యాయవాది వారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొవలెను. లేని పక్షంలో నీ పరోక్షమున I.A. No: 258/2022 in O.S. No:54/2012 ను తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:09/02/2024
స్థలం : కదిరి
లింగాల లోకేశ్వర రెడ్డి, ఎమ్.ఎ, బి.ఎల్,
పిటీషనర్స్ తరుపు న్యాయవాది, కదిరి

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No: 259/2022 in O.S. No:54/2012
Between:
1.ముక్తాపురం వెంకటమ్మ died by his L.Rs 2 to 5
2.ముక్తాపురం నరసింహారెడ్డి
3.ముక్తాపురం గంగిరెడ్డి
4.బి.రమణమ్మ W/o బి.క్రిష్ణారెడ్డి died by his L.Rs పిటిషనర్ నెం:6 మరియు రెస్పాండెంట్ నెం:2
5.వై.కళ్యాణి
6.బి.శ్రీనివాసుల రెడ్డి ...పిటీషనర్స్
And
1.లింగాల వెంకటరెడ్డి,
2.బి.మల్లికార్జున రెడ్డి S/o రమణమ్మ (4వ వాది), వయస్సు 26 సం॥లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం:2-35, వడ్డివారిపల్లి, H/o ముక్కండ్లవారికొత్తపల్లి, ఓబులదేవర చెరువు, మండలం, శ్రీ సత్యసాయి జిల్లా,
...రెస్పాండెంట్స్
2వ ప్రతివాదికి నోటీసు
పైన పేర్కొన్న పిటిషనర్స్ పై నెంబరు గల I.A. No: 259/2022 in O.S. No:54/2012 ను U/o 22 Rule 9 CPC (to set aside the abatement order of the 4th plaintiff) ను పై వారి కోర్టులో దావా దాఖలు వేసి ఉన్నారు. దావాలో మీ హాజరు నిమిత్తం పై I.A. No: 259/2022 in O.S. No:54/2012 ని 09/02/2024వ తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున నీవు స్వతహాగా కానీ, నీ దావా ఉత్తర్వ పొందిన న్యాయవాది వారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొవలెను. లేని పక్షంలో నీ పరోక్షమున పై I.A. No: 259/2022 in O.S. No:54/2012 ను తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:09/02/2024
స్థలం : కదిరి
లింగాల లోకేశ్వర రెడ్డి, ఎమ్.ఎ, బి.ఎల్,
పిటీషనర్స్ తరుపు న్యాయవాది, కదిరి

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No: 256/2022 in O.S. No:54/2012
Between:
1.ముక్తాపురం వెంకటమ్మ died by his L.Rs 2 to 5
2.ముక్తాపురం నరసింహారెడ్డి
3.ముక్తాపురం గంగిరెడ్డి
4.బి.రమణమ్మ W/o బి.క్రిష్ణారెడ్డి died by his L.Rs పిటిషనర్ నెం:6 మరియు రెస్పాండెంట్ నెం:2
5.వై.కళ్యాణి
6.బి.శ్రీనివాసుల రెడ్డి ...పిటీషనర్స్
And
1.లింగాల వెంకటరెడ్డి,
2.బి.మల్లికార్జున రెడ్డి S/o రమణమ్మ (4వ వాది), వయస్సు 26 సం॥లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం:2-35, వడ్డివారిపల్లి, H/o ముక్కండ్లవారికొత్తపల్లి, ఓబులదేవర చెరువు, మండలం, శ్రీ సత్యసాయి జిల్లా,
...రెస్పాండెంట్స్
2వ ప్రతివాదికి నోటీసు
పైన పేర్కొన్న పిటిషనర్స్ పై నెంబరు గల I.A. No: 256/2022 in O.S. No:54/2012 ను Section 5 of Limitation Act to (Condonation the delay in to filing the pitition U/o 9 Rule 9 CPC for restoration) ను పై వారి కోర్టులో దావా దాఖలు వేసి ఉన్నారు. దావాలో మీ హాజరు నిమిత్తం పై I.A. No: 256/2022 in O.S. No:54/2012 ని 09/02/2024వ తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున నీవు స్వతహాగా కానీ, నీ ఉత్తర్వు పొందిన న్యాయవాది వారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొవలెను. లేని పక్షంలో పై I.A. No: 256/2022 in O.S. No:54/2012 ను తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:09/02/2024
స్థలం : కదిరి
లింగాల లోకేశ్వర రెడ్డి, ఎమ్.ఎ, బి.ఎల్,
పిటీషనర్స్ తరుపు న్యాయవాది, కదిరి

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No: 254/2022 in O.S. No:54/2012
Between:
1.ముక్తాపురం వెంకటమ్మ died by his L.Rs 2 to 5
2.ముక్తాపురం నరసింహారెడ్డి
3.ముక్తాపురం గంగిరెడ్డి
4.బి.రమణమ్మ W/o బి.క్రిష్ణారెడ్డి died by his L.Rs పిటిషనర్ నెం:6 మరియు రెస్పాండెంట్ నెం:2
5.వై.కళ్యాణి
6.బి.శ్రీనివాసుల రెడ్డి ...పిటీషనర్స్
And
1.లింగాల వెంకటరెడ్డి,
2.బి.మల్లికార్జునరెడ్డి S/o రమణమ్మ (4వ వాది), వయస్సు 26 సం॥లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం:2-35, వడ్డివారిపల్లి, H/o ముక్కండ్లవారికొత్తపల్లి, ఓబులదేవర చెరువు, మండలం, శ్రీ సత్యసాయి జిల్లా,
...రెస్పాండెంట్స్
2వ ప్రతివాదికి నోటీసు
పైన పేర్కొన్న పిటిషనర్స్ పై దావా O.S. No:54/2012 పునరుద్దరణ కొరకు (Restoration) పై కనపరచిన I.A. No: 254/2022 in O.S. No:54/2012 U/o 9 Rule 9 CPC ను పై వారి కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. పైన కనపవచిన I.A. No: 254/2022 in O.S. No:54/2012 నీ హాజరు నిమిత్తం 09/02/2024వ తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున నీవు స్వతహాగా కానీ, నీ ఉత్తర్వు పొందిన న్యాయవాది వారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొవలెను. లేని పక్షంలో నీ పరోక్షమున I.A. No: 254/2022 in O.S. No:54/2012 ని తీర్మానించ బడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:09/02/2024
స్థలం : కదిరి
లింగాల లోకేశ్వర రెడ్డి, ఎమ్.ఎ, బి.ఎల్,
పిటీషనర్స్ తరుపు న్యాయవాది, కదిరి

అంగన్వాడీల సమ్మె @36

హిందూపురంలో అంగన్వాడీల వినూత్న నిరసన

చిలమత్తూరులో అంగన్వాడీల వినూత్న నిరసన

ధర్మవరంలోని సమ్మెలో అంగన్వాడీలు, నాయకులు

ప్రజాశక్తి - హిందూపురం

'తెలుగు ప్రజలకు ముఖ్యమైన పండుగ అయిన సంక్రాంతి నాడు కూడా అంగన్వాడీలను పస్తుల పాలు చేశారని, అక్క..చెల్లి అంటునే అంగన్వాడీలను నట్టేట ముంచావ'ని అంగన్వాడీలు నినదిస్తూ తమ ఆందోళన కొనసాగించారు. సోమవారం సద్భవన్ సర్కిల్‌లో నడి రోడ్డుపై సంక్రాంతి పొంగలి చేసి నిరసన తెలిపారు. 36వ రోజు మంగళవారం సమ్మె శిబిరంలో నుదిటిపై మూడు నామాలు పెట్టుకుని, మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. పండుగలు కూడా రోడ్లపైనే అంగన్వాడీలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏ ప్రభుత్వంలోను రాలేదని జగనన్న ప్రభుత్వంలో వచ్చిందని అన్నారు. చర్చలకు పిలుస్తూ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం, షోకాజ్ నోటీసులు ఇవ్వడం చేస్తున్నారని ఇది పూర్తిగా అప్రజాస్వామికమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి లావణ్య, నాయకులు శిరీష, శైలజ, వరలక్ష్మి, నాగమ్మ, పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

గుడిబండ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 36వ రోజుకు చేరుకుంది. పండుగకు దూరంగా ఉంటూ సమ్మె చేస్తున్నా ప్రభుత్వం మాత్రం తమ పట్ల కనికరం చూపక నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని అంగన్వాడీలు వాపోయారు. ఈ కార్యక్రమంలో గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి మహదేవమ్మ, సెక్టర్ లీడర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిలమత్తూరు : సంక్రాంతి పండుగ రోజు అంగన్వాడీల సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా అంగన్వాడీలు తహశీల్దార్ కార్యాలయం ముందు సమ్మె స్థలంలో కట్టెల పొయ్యిపై దోసెలు వేసి పండుగను అక్కడే చేసుకున్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తమలు సమస్య పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సిఎం,పిఎం ఆకారంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల సంఘం నాయకులు శోభమ్మ, శారద, రామతులసి, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: బత్తలపల్లి ,తాడిమర్రి మండలంలోని అంగన్వాడీలు సంక్రాంతి, కనుమ పండుగనాడు కూడా సమ్మె కొనసాగించారు. 36 నెంబర్ గా ఏర్పడి నిరసన తెలిపారు. సమ్మె డిమాండ్లు ప్రతిబింబించేలా సంక్రాంతి ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు శ్రామిక మహిళ కన్వీనర్ దిల్షాద్ మాట్లాడుతూ అంగన్వాడీలు తమ కుటుంబ సభ్యుల మధ్య చేసుకోవాల్సిన పండుగను కూడా నిరసన శిబిరంలో చేసుకోవాల్సిన దుస్థితికి వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు వాసంతి, ప్రధాన కార్యదర్శి రజియా, సెక్టార్ లీడర్లు వసంత, రజిత, పుష్పలత, సున్నిబేగం, తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు తలదించుకుని మౌనదీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు ఏపీ రైతుసంఘం జిల్లాఅధ్యక్షులు జంగాలపల్లి పెద్దన్న, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ఆదినారాయణ, ఆయూబ్‌ఖాన్ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రధానకార్యదర్శి చంద్రకళ, అంగన్వాడీలు పోతక్క, గోవిందమ్మ, దీనా, చింతమ్మ, మాంచాలినిదేవి, భువనేశ్వరి, సరస్వతి పాల్గొన్నారు.

లేపాక్షి : మండలంలోని అంగన్వాడీలు తమ సమ్మెను మంగళవారం కొనసాగించారు. ఎస్మా జీవో ప్రతులను ఈ సందర్భంగా దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరసింహప్ప, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర : మండలంలోని అంగన్వాడీలు తమ సమ్మెను మంగళవారం కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు సిఎం అనే అక్షరాల ఆకారంలో ఉండి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీదేవి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు 36 రోజుల నుండి దీక్షలు చేపడుతున్న ప్రభుత్వానికి కనువిప్పు కలగలేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ విమర్శించారు. ఈ మేరకు ఆయన పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలకు మద్దతు పలికారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ 10 డిమాండ్ల ను అంగీకరించామని చెబుతున్న ప్రభుత్వం వాటిపై జీవోను విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రతిపక్షాలతో కలిసి రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి కొత్తచెరువు, బుక్కపట్నం మండల అంగన్వాడీలు పాల్గొన్నారు.

లేపాక్షిలో అంగన్వాడీల నిరసన

పుట్టపర్తిలో అంగన్వాడీల నిరసన

స్కాం బయటకు వస్తుందనే లేపాక్షికి సిఎం డుమ్మా : కాంగ్రెస్

నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

లేపాక్షి భూముల స్కాం బయటకు వస్తుందనే కారణంతోనే సిఎం జగన్మోహన్‌రెడ్డి లేపాక్షికి రాలేదని పిసిసి జనరల్ సెక్రటరీ బాలాజీ మనోహర్ ఆరోపించారు. ప్రధాని మంగళవారం లేపాక్షికి వస్తున్న నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు హిందూపురం నుండి లేపాక్షికి వెళ్లి విభజన హామీలు, ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని వినతిని ఇవ్వాలని బయలుదేరారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ ఎస్ఐ హరూన్ భాష తన సిబ్బందితో వచ్చి వారిని అరెస్టు చేసి వన్‌టౌన్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బాలాజీ మనోహర్ మాట్లాడుతు అన్ని విధాలా ఆంధ్ర రాష్ట్రాన్ని మోసం చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ఆంధ్రకు రావడానికి సిగ్గు అనిపించలేదా అని అన్నారు. నాడు రాష్ట్ర విభజన సమయంలో బిజెపి మద్దతు తెలిపిందన్నారు. ఆ సమయంలో ఆంధ్రకు ప్రత్యేక హోదాతో పాటు వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ, ఆంధ్రకు రైల్వే జోన్, కేంద్ర విద్యాసంస్థలు మంజూరుకు ఆమోదం తెలిపిందన్నారు. 2014 ఎన్నికల సమయంలో రాయలసీమలోని తిరుపతి వెంకన్న సాక్షిగా 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే విభజన చట్ట హామీలతో పాటు ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే 10 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికి ఇచ్చిన హామీలను నేరవేర్చలేదన్నారు. విభజన బిల్లు హామీలను అమలు చేయకుండా ఏపీని గాలికి వదిలేసి, ఎన్నికల ముందు హిందూపురం ప్రాంతానికి రావడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు. ప్రధాని ఇచ్చిన హామీపై వినతిని ఇవ్వడానికి వెళుతున్న తమను పోలీసులు అరెస్టు చేయడం తగదన్నారు. ఇక పోతే హిందూపురం నియోజక వర్గంలోని లేపాక్షి భూముల స్కాం ఎక్కడ బయట పడుతుందోనన్న భయంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి లేపాక్షి రాలేదని ఆరోపించారు. సిఎం జగన్ హిందూపురం ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, వైసిపిలకు ప్రజలే బుద్ది చెబుతారన్నారు. అరెస్టు చేసిన నాయకులను సొంత పూచికత్తుపై పోలీసులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమీల్, ఫయాజ్, మహబూబ్ బాషా, తిరుపాల్, ఆయాజ్, రామాంజినేయులు, లేపాక్షి మండల ప్రెసిడెంట్ సద్రుల్లా, లేపాక్షి మండల ప్రెసిడెంట్ గంగాధరప్ప, బీసీ సెల్ అధ్యక్షులు సంజీవప్ప, ఎస్సీ సెల్ ఎరిస్వామి, రైతు సంఘం అధ్యక్షులు బాబు, యూత్ కాంగ్రెస్ నాయకుడు ముబారక్, చిలమత్తూరు నాయకులు నరసింహప్ప, అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

చిలమత్తూరు : మండల కేంద్రంలోని చేన్నేపల్లి క్రాస్ శిరా జాతీయ రహదారిపై మలుపు జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. చిలమత్తూరు ఎస్సీ కాలనీకి చెందిన వెంకటరమణప్ప(45) రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరో ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ముదిగుబ్బ : మండలం కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన పాత సినిమా హాల్ కాంప్లెక్స్ సమీపాన మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. రెండు వాహనాలను వెనక వైపు నుంచి కారు ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది.ఈ సమయంలో కారులో బెలూన్ ఓపెన్ కావడంతో తీవ్ర ప్రమాదం తప్పింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు అయ్యాయి.కదిరి వైపు నుండి అనంతపురం వెళ్తున్న కారులోని డ్రైవర్ నిద్రమత్తులో ఉండటం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

గాండ్లపెంట : విద్యుత్‌షాక్‌తో మండల పరిధిలోని గొడ్డివెలగల పంచాయతీలోని నరసప్ప గారి పల్లికి చెందిన వ్యక్తి మృతిచెందాడు. గ్రామానికి మంచాల నరసింహులు (37) తన రెండున్నర ఎకరాలు పొలంలో వేరుశనగ సాగు చేశారు. పంట చేతికొచ్చిన సమయంలో అడవి పందులు బెడదతో రాత్రివేళలో పొలం కంచె ఏర్పాటు చేసి విద్యుత్ వదిలాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి పొలం వద్ద విద్యుత్ స్తంభం వద్ద కనెక్షన్ ఇస్తున్న సమయంలో షాక్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో నరసింహులు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు జమేదార్ రామయ్య తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

మడకశిర రూరల్ : మండలంలోని చీపులేటి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు నరసింహమూర్తి మాతృమూర్తి పాపమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి మాజీ ఎమ్మెల్యే ఈరన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చెర్మెన్ జాస్కో రామయ్య, గొల్లహట్టి రంగనాథ్, ఎల్లోటి నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతుకు ఆర్థిక సాయం

పుట్టపర్తి రూరల్ : ప్రమాదవశాత్తు పశుగ్రాసం కాలిపోయి నష్టపోయిన బాధిత రైతుకు పుట్టపర్తి సామకోటి ఆదినారాయణ ఆర్థిక సాయాన్ని మంగళవారం అందజేశారు. పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు గ్రామంలో రైతు సూర్యనారాయణకు చెందిన గడ్డివామికి సంక్రాంతి రోజు రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని కాలిపోయింది. విషయాన్ని తెలుసుకున్న సామకోటి ఆదినారాయణ బాధిత రైతును పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ అగ్నిప్రమాదంతో బాధిత రైతులుకు దాదాపు 30వేల రూపాయలు నష్టం జరిగిందన్నారు. పాడియావులతో జీవనం చేసుకుంటున్న బాధితుడి పశుగ్రాసం కాలిపోవడంతో జీవనోపాధి కోల్పోతాడన్నారు. పశుగ్రాసం కొనుగోలుకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, సత్యనారాయణ, వెంకటేష్, నరసింహుడు, కిష్టప్ప, కేశవ, రామచంద్ర, రామన్న, శ్రీరామయ్య, రామాంజి, కల్లూరు గంగప్ప, మటన్ వెంకట్రాముడు, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం అందజేస్తున్న సామకోటి

మాటతప్పిన మోడీ : ఎస్ఎఫ్ఐ

విలేకరులతో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ బాబావలి

ప్రజాశక్తి-హిందూపురం

విభజన అంశాలతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లాకు మంజూరు చేయాల్సిన విద్యాసంస్థలు, కేంద్ర విశ్వ విద్యాలయ నిర్మాణానికి నిధులు పూర్తి స్థాయిలో మంజూరు చేయని ప్రధాని నరేంద్రమోడీ ఏ ముఖం పెట్టుకుని ఆంధ్రకు వచ్చారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి ప్రశ్నించారు. మంగళవారం స్థానిక బిసి వసతిగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గో బ్యాక్ నరేంద్ర మోడీ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు, కేంద్రీయ విద్యాసంస్థలను ఏర్పాటులో మాట తప్పిన ప్రధానమంత్రి ఏ రకంగా రాష్ట్ర పర్యటన నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో పాటు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాల్సి ఉన్నప్పటికి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించలేదన్నారు. ఇప్పటి వరకు సొంత భవనాలను ఏర్పాటు చేయలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయలేదన్నారు. ఇవి చాలదన్నట్లు నూతన విద్యావిధానం పేరుతో హిందీ, సంస్కృతం లాంటి భాషలను బలవంతంగా రుద్దుతూ విద్యను కాషాయికరణ చేయాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. విద్యావ్యవస్థలోకి కార్పొరేట్ శక్తులను ఆహ్వానిస్తున్నారన్నారు. విద్యారంగంలో సిలబస్ మార్చుతూ జాతీయోద్యమ వీరుల చరిత్ర మార్చి ఆర్ఎస్ఎస్ నాయకుల చరిత్ర పాఠ్యపుస్తకాలలో చేర్చి, మూఢనమ్మకాలను విద్యలో తీసుకుని వస్తూ సైన్స్‌ను పాఠ్యంశాల నుండి తీసివేయాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అన్ని విషయాల్లోను మాట తప్పిన నరేంద్రమోడీకి ఆంధ్రలో అడుగు పెట్టే అర్హత లేదన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్రమోడీకి ఘన స్వాగతం

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

పుట్టపర్తి విమానాశ్రయంలో మంగళవారం మధ్యాహ్నం 12.50 గంటలకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి పుట్టపర్తి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ (ఎక్సైజ్, రెవెన్యూ) డాక్టర్ రజత్ భార్గవ్, డిప్యూటీ సిఎం నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, అడిషనల్ డిజి. శంకర్ భక్త బాజీ, డిఐజి అమ్మి రెడ్డి, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ,పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి, ఆర్‌డిఓ భాగ్యరేఖ, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పార్థసారథి, గుడిసె దేవానంద్ ,శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు ఆర్.జె. రత్నాకర్ ఎయిర్ పోర్ట్ భద్రత అధికారి తదితరులు ప్రధానికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని 1:03గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా లేపాక్షి కి బయలుదేరి వెళ్లారు. అనంతరం లేపాక్షి, పాలసముద్రం నా సన్ కంపెనీ ప్రారంభోత్సవ ముగింపు అనంతరం పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ కు ప్రధాని చేరుకున్నారు. సందర్భంగా ప్రధానికి సాదర వీడ్కోలు లభించింది.

మహారాజశ్రీ కదిరి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A. No: 260/2022 in O.S. No:54/2012
Between:
1.ముక్తాపురం వెంకటమ్మ died by his L.Rs 2 to 5
2.ముక్తాపురం నరసింహారెడ్డి
3.ముక్తాపురం గంగిరెడ్డి
4.బి.రమణమ్మ W/o బి.క్రిష్ణారెడ్డి died by his L.Rs పిటిషనర్ నెం:6 మరియు రెస్పాండెంట్ నెం:2
5.వై.కళ్యాణి
6.బి.శ్రీనివాసుల రెడ్డి ...పిటీషనర్స్
And
1.లింగాల వెంకటరెడ్డి,
2.బి.మల్లికార్జున రెడ్డి S/o రమణమ్మ (4వ వాది), వయస్సు 26 సం॥లు, హిందూ, వ్యవసాయం, డోర్ నెం:2-35, వడ్డివారిపల్లి, H/o ముక్కండ్లవారికొత్తపల్లి, ఓబులదేవర చెరువు, మండలం, శ్రీ సత్యసాయి జిల్లా,
...రెస్పాండెంట్స్
2వ ప్రతివాదికి నోటీసు
పైన పేర్కొన్న పిటిషనర్స్ పై నెంబరు I.A. No: 260/2022 in O.S. No:54/2012 ను U/s 5 of Limitation Act for (Condonation delay of 1984 in filing set aside abatement of the 4th Plaintiff) ను పై వారి కోర్టులో దావా దాఖలు చేసి ఉన్నారు. దావాలో మీ హాజరు నిమిత్తం 09/02/2024వ తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు. కావున నీవు స్వతహాగా కానీ, నీ ఉత్తర్వు పొందిన న్యాయవాది వారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొవలెను. లేని పక్షంలో నీ పరోక్షమున పై I.A. No: 260/2022 in O.S. No:54/2012 ను తీర్మానించబడునని తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది:09/02/2024
స్థలం : కదిరి
లింగాల లోకేశ్వర రెడ్డి, ఎమ్.ఎ, బి.ఎల్,
పిటీషనర్స్ తరుపు న్యాయవాది, కదిరి

లేపాక్షి శిల్ప సంపద అద్భుతం



లేపాక్షి ఆలయంలో ప్రధాని నరేంద్రమోడీ

ప్రజాశక్తి - లేపాక్షి

భారత పురాతత్వ చరిత్రలో లేపాక్షి శిల్ప సంపద ఓ మహా అద్భుతం అని.. దేశ ప్రధాని నరేంద్రమోడీ అభివర్ణించారు. ఈ మేరకు ఆయన మంగళవారం లేపాక్షిని సందర్శించారు. మధ్యాహ్నం 1 గంటలకు హెలికాప్టర్ ద్వారా లేపాక్షికి వచ్చిన ప్రధానిలేపాక్షిలో పాపనాశేశ్వర, వీరభద్ర స్వామి ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధానార్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ప్రధాని పాల్గొన్నారు. అనంతరం లేపాక్షి చారిత్రక విశిష్టత, ప్రఖ్యాత తోలుబొమ్మల కళా ఖండాల విశిష్టత గురించి తెలుసుకున్నారు. భారతీయ చారిత్రక పురాతన వైభవానికి, విజయనగర సామ్రాజ్య సంస్కృతి, శిల్పకళా సంపదకు ప్రత్యక్ష అనవాళ్లుగాలేపాక్షి ఆలయ శిల్పకళా ఖండాలు ప్రతిబింభిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. భారతీయ పురాతన చరితాత్మక వారసత్వ సంపదను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. లేపాక్షికి వచ్చిన ప్రధానిని చూసేందుకు ప్రజలు తరలివచ్చారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా లేపాక్షి క్షేత్రంలో ప్రధాని కార్యాలయ భద్రతాధికారులు, రాష్ట్ర పోలీసు, అధికార యంత్రాంగం కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లను చేపట్టారు. అనంతరం గోరంట్ల.మండల పరిధిలోని పాలసముద్రంలో నూతనంగా నిర్మించిన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు, నార్కోటిక్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ప్రధాని బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో రెండు ఆవులు మృతి

రొద్దం : మండలంలో కంబాలపల్లి, తురకల పట్నం మధ్యలో నల్ల రాళ్ల జాలి వద్ద విద్యుత్ షాక్ తో రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. రైతుకు తీవ్ర గాయాల కావడంతో అనంతపురం తరలించారు. మంగళవారం పెద్దపల్లి గ్రామానికి చెందిన కంసల చంద్రశేఖర్ అను రైతు ఎద్దుల బండిలో రేషం ఆకును తీసుకుని వస్తుండగా నల్లరాల జాలి వద్ద ఎద్దుల బండికి కట్టిన ఆవులకు విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో విద్యుత్‌షాక్‌కు గురై రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. బండిలో ఉన్న తల్లి, కుమారుడు గాయాలపాలయ్యారు. క్షతగాత్రుడిని అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

పార్వేటోత్సవం

కదిరి అర్బన్ : శ్రీమద్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సంక్రాంతి, కనుమ రోజు నిర్వహించే పార్వేటోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలు

ధర్మవరం టౌన్ : ధర్మవరం పట్టణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. మూడురోజులపాటు జరిగే సంక్రాంతి వేడుకలు ప్రతి రోజు రంగురంగుల ముగ్గులతో మహిళలు ఆనందంగా పండుగను జరుపుకున్నారు.. పార్థసారధినగర్, రాజేంద్రనగర్ తదితర వార్డులలో ఇంటి లోగిళ్ల ముందు వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేయించారు.

ఘనంగా సుబ్రమణ్యస్వామి రథోత్సవం

ధర్మవరం టౌన్ : సుబ్రమణ్యషష్టి సందర్భంగా స్థానిక ఎస్ఎల్వీ మార్కెట్లో గల సుబ్రమణ్యస్వామి ఆలయంలో రథోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అర్చకులు విజయ్‌కుమార్ శర్మ శిష్యబృందం 9మంది చేత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెండి కవచసమర్పణ సేవను నిర్వహించారు. ఈ రథోత్సవంలోఅన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్లపుల్లయ్య శిష్యబృందం అన్నమయ్య సంకీర్తనలను, భజనలు, కోలాటం కార్యక్రమాలను నిర్వహించారు.

చిలమత్తూరు : మండలంలోని చేనేపల్లిలో సుబ్రమణ్య షష్టి వైభవంగా జరిగింది. ఎన్నిక ఏడాది కావడంతో ఇటు వైసిపి, అటు టీడీపి కి చెందిన నాయకులు ఈ ఉత్సవానికి క్యూ కట్టారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం నుండే అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.